అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు: 7702866885, 9059324231

ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :87 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ బుధవారం 07 జనవరి 2026



# బలమైన రాజకీయ శక్తిగా 'జనసేన'

- పవన్ కళ్యాణ్ మార్క్ పాలనపై పెరుగుతున్న ప్రజా విశ్వాసం
- ఆశయాల బాటలో అడుగులు..
-క్షత్రస్థాయిలో మారుతున్న రాజకీయ సమీకరణాలు.
- నాడు ప్రశ్నగా.. నేడు పరిష్కారంగా మారిన జనసేనాని

అక్షరవిజేత ఎడిటర్ డా.బి,అనిల్ కుమార్/అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజకీయ యవనికపై జనసేన పార్టీ ఒక అప్రతిహత శక్తిగా ఎదుగుతోంది. కేవలం ఒక రాజకీయ పార్టీగానే కాకుండా, ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపంగా పవన్ కళ్యాణ్ నాయకత్వం రూపుదిద్దుకుంటోంది. గత ఎన్నికల్లో సాధించిన 100 శాతం స్ట్రైక్ రేట్‌తో మొదలైన ఈ ప్రస్థానం, నేడు ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా బాధ్యతాయుతమైన పాలనతో ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేస్తోంది.

నమ్మకానికి నిలువుటద్దం.. పవన్ పాలన

గతంలో పవన్ కళ్యాణ్ అంటే కేవలం ఒక సినిమా స్టార్‌గా చూసిన వారే, నేడు ఆయనలోని పరిణతి చెందిన రాజకీయ నాయకుడిని చూసి ఆశ్చర్యపోతున్నారు. ఉప ముఖ్యమంత్రిగా ఆయన చేపట్టిన శాఖల్లో తీసుకువస్తున్న మార్పులు, క్షత్రస్థాయిలో సమస్యల పరిష్కారంపై చూపుతున్న చొరవ ప్రజల్లో నమ్మకాన్ని రెట్టింపు చేశాయి. ముఖ్యంగా పంచాయతీ రాజ్ సంస్కరణలు గ్రామ సభల ద్వారా నిధుల మంజూరు, పారదర్శకతకు ఆయన ఇస్తున్న ప్రాధాన్యత గ్రామీణ ప్రజలను ఆకట్టుకుంటోంది. దీంతో పాటు పర్యావరణం - అభివృద్ధి అడవుల సంరక్షణ, కాలుష్య నియంత్రణపై ఆయన కనబరుస్తున్న కఠిన వైఖరి భావి తరాల పట్ల ఆయనకున్న బాధ్యతను చాటుతోంది.

2

# సద్విమర్శలను స్వాగతిస్తాం, కుట్రపూరిత పోస్టులను సహించబోం

-మహిళలపై అసభ్య పోస్టులు పెట్టేవారిపై ప్రత్యేక నిఘా -ఇతర దేశాల చట్టాలను అధ్యయనం చేయాలని అధికారులకు సూచన

సోషల్ మీడియా వేదికగా కుట్రపూరితంగా విద్వేషాలు రెచ్చగొట్టే వారిపై ఉక్కుపాదం మోపుతామని, అటువంటి వారిపై అత్యంత కఠినంగా వ్యవహరిస్తామని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ హెచ్చరించారు. ప్రభుత్వ నిర్ణయాలపై వచ్చే సద్విమర్శలను మనస్ఫూర్తిగా స్వాగతిస్తామని, అయితే వాక్ స్వాతంత్ర్యం (ఫ్రీడమ్ ఆఫ్ స్పీచ్) పేరుతో వ్యవస్థీకృతంగా చేసే దుష్ప్రచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఆయన స్పష్టం చేశారు. అమరావతి సచివాలయంలో 'సోషల్ మీడియా జవాబుదారీతనం, పౌరుల రక్షణ' అనే అంశంపై ఏర్పాటైన మంత్రుల బృందం సమావేశంలో మంత్రి లోకేశ్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... "వ్యక్తిత్వ హననానికి పాల్పడటం, మహిళలను కించపరిచేలా అసభ్యకర పోస్టులు పెట్టడం వంటి చర్యలను తీవ్రంగా పరిగణిస్తున్నాం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత డీప్ ఫేక్ కంటెంట్‌ను అరికట్టాలి. మహిళలపై అవమానకరమైన పోస్టులు పెట్టే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి. ప్రజాభిప్రాయాన్ని అడ్డుకోవడం మా ఉద్దేశం కాదు. కానీ, కొందరు విదేశాల్లో ఉంటూ ఇక్కడి సామాజిక సామరస్యానికి భంగం కలిగించేలా పోస్టులు పెడుతున్నారు. వారిని గుర్తించి చర్యలు తీసుకునేందుకు వీలుగా బలమైన చట్టపరమైన వ్యవస్థను (లీగల్ ఫ్రేమ్‌వర్క్) రూపొందించాలి" అని అధికారులను ఆదేశించారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి భార్యపై అనుచిత పోస్టులు పెట్టిన వ్యక్తి తమ పార్టీకి చెందిన వాడైనా జైలుకు పంపించామని ఈ సందర్భంగా లోకేశ్ గుర్తుచేశారు. సోషల్ మీడియా నియంత్రణ కోసం ఇతర రాష్ట్రాలు, దేశాల్లో అమలవుతున్న చట్టాలను అధ్యయనం చేయాలని లోకేశ్ సూచించారు. ఆస్ట్రేలియా, యూరోపియన్ యూనియన్, యూకే వంటి దేశాల్లో స్వతంత్ర నియంత్రణ సంస్థలు పనిచేస్తూ భారీ జరిమానాలు విధిస్తున్నాయని ఆయన ప్రస్తావించారు. గతంలో న్యాయవ్యవస్థను లక్ష్యంగా చేసుకుని కూడా అసభ్య పోస్టులు పెట్టారని, ఇలాంటి ధోరణులకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ఈ సమావేశంలో పాల్గొన్న హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. సైబర్ నేరాలకు సంబంధించి కేసుల నమోదు, చార్జిషీటు దాఖలులో



జాప్యం జరుగుతోందని, ఈ ప్రక్రియను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. నెల రోజుల్లోగా చార్జిషీటు దాఖలు చేసేలా చర్యలు తీసుకోవాలని, విద్వేషపూరిత పోస్టులు పెట్టే వారి సోషల్ మీడియా ఖాతాలను తక్షణమే సస్పెండ్ చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. రిటైర్డ్ న్యాయమూర్తులు, న్యాయ నిపుణుల సలహాలు తీసుకుని పటిష్టమైన చట్టాన్ని రూపొందిస్తామని, రాష్ట్రస్థాయిలో సమన్వయ సెల్స్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధితో పాటు హోం, న్యాయ, ఐటీ, సమాచార శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సంవత్సరాలు మారుతున్నా జాబ్ క్యాలెండర్ కు దిక్కులేదు: షర్మిల

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా, ఏటా జనవరి 1న జాబ్ క్యాలెండర్ ఇస్తామన్న హామీని నెరవేర్చకుండా నిరుద్యోగ యువతను ఘోరంగా వంచిస్తున్నారని ఆమె మండిపడ్డారు. ఇది జాబ్ క్యాలెండర్ కాదని, యువతను దగా చేసిన 'దగా క్యాలెండర్', హామీని అపహాస్యం చేసిన 'జోక్ క్యాలెండర్' అని ఆమె అభివర్ణించారు. సంవత్సరాలు మారుతున్నా జాబ్ క్యాలెండర్ కు దిక్కులేదంటూ ట్వీట్ చేశారు. ఆమె సోషల్ మీడియాలో స్పందిస్తూ, "గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాటు జాబ్ క్యాలెండర్ పేరుతో యువత చెవుల్లో పూలు పెడితే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఏకంగా క్యాలీఫ్లవర్లు పెడుతోంది" అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. 2025 జనవరి 1న ఇస్తామన్న క్యాలెండర్ ఏమైందని, ఇప్పుడు రెండో ఏడాది కూడా దాని ఊసెత్తకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఎన్నికల ముందు ఉద్యోగాల పేరుతో ఆశ చూపి, భారీగా ఓట్లు దండుకుని, ఇప్పుడు వారి జీవితాలతో చెలగాటమాడటం ప్రభుత్వానికి తగదని హితవు పలికారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 50 లక్షల మంది నిరుద్యోగ యువత జాబ్ క్యాలెండర్ కోసం కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాల కోసం ఉన్న ఆస్తులు అమ్ముకుని మరీ కోచింగ్ సెంటర్లకు వేలకు వేలు ఫీజులు చెల్లిస్తున్నారని, ప్రభుత్వం నుంచి స్పష్టత లేక వారు తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో కలిపి సుమారు 2 లక్షలకు పైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్లు అంచనా ఉందని, అయినా ప్రభుత్వం వాటి భర్తీపై ఎందుకు నిర్లక్ష్యం వహిస్తోందని నిలదీశారు. 'ఇదిగో, అదిగో' అని ఊరించడం మానుకుని, ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కూటమి ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2 లక్షల ఉద్యోగాల భర్తీకి తక్షణమే జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని రాష్ట్ర నిరుద్యోగుల పక్షన ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం విఫలమైతే, కాంగ్రెస్ పార్టీ యువత పక్షన నిలబడి పోరాడుతుందని హెచ్చరించారు.





# కుటుంబం అన్నాక సమస్యలు ఉంటాయి

-: కేటీఆర్ వ్యాఖ్యలు

కుటుంబం అంటే సమస్యలు సహజమని, చిన్న చిన్న మనస్పర్థలు, అభిప్రాయ భేదాలు సర్వసాధారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అలా లేకపోతే అది కుటుంబమే కాదన్నారు. ఒక ఇంట్లో నలుగురు ఉంటేనే సాయంత్రం వంట విషయంలో ఒకరు వంకాయ, మరొకరు బెండకాయ అని వేర్వేరు అభిప్రాయాలు వ్యక్తం చేస్తారని, కుటుంబంలో చిన్నపాటి పంచాయితీలు కూడా ఉంటాయని, అయితే వాటిని ఇంటికే పరిమితం చేసి ఆ తర్వాత కలిసిపోవాలని ఆయన సూచించారు. జనగామ జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ, రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీ పోటీకి ఒకరికే అవకాశం ఉంటుందని అన్నారు. టికెట్ వచ్చే వరకు మాత్రమే పార్టీలో అసంతృప్తులు ఉండాలని, ఒకరికి బీఫామ్ ఇచ్చిన తర్వాత అందరూ కలిసి పనిచేయాలని ఆయన సూచించారు. మనం ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్నామని, బీఫామ్ ఇచ్చిన తర్వాత కూడా పార్టీలో అసంతప్తులు ఉంటే కాంగ్రెస్, బీజేపీలకు విమర్శించే అవకాశం ఇచ్చినట్లవుతుందని ఆయన అన్నారు. బీఫామ్ ఒక్కరికే వస్తుందని, పార్టీ అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని టికెట్ ఇస్తుందని కేటీఆర్ అన్నారు. టికెట్ ఎవరికి ఇచ్చినా కళ్లు మూసుకుని కారు గుర్తుపై ఎవరున్నా వారినే కేసీఆర్‌లా భావించి ఓటు వేయాలని ఆయన కోరారు. కాగా, కవిత బీఆర్ఎస్ పార్టీని విమర్శిస్తూ, కొత్త పార్టీ పెట్టబోతున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో కేటీఆర్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# గోవా గవర్నర్ తో ముఖ్యమంత్రి భేటి



అక్షర విజేత విశాఖ బ్యూరో::గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు తొ ఎం.పి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బేటి అయ్యారు,వివిద కార్యక్రమాలలొ పాల్గొనేందుకు రాష్టానికి వచ్చిన అశోక్ గజపతిరాజు ను తన అధికారిక నివాసానికి మర్యాదపూర్వకంగా ఆహ్వానించి వివిధ అంశాలపై చర్చించారు, భోగాపురం లొ నిర్మించే జిఎంఆర్ -మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యూ సిటీకి భూమి ని ఇచ్చినందుకు ముఖ్యమంత్రి అశోక్ గజపతి రాజు కు క్రృతజ్ఞతలు తెలిపారు, ఉత్తరాంధ్ర రీజియన్ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టామని, ఇందుకు సంబంధించి ప్రణాళికలను రూపొందించినట్లు సిఎం వివరించారు.

## పట్టపగలే కొత్త పాలెంలో చోరి-ముప్పై వేలు నగదు -ముప్పావు తులం బంగారం చోరి

అక్షర విజేత గోపాలపట్నం:: విశాఖ 89 వ వార్డు కొత్త పాలెం లొ పట్టపగలు మిట్ట మధ్యాహ్నం ఓ దొంగ దర్జాగా వచ్చి మిద్ది మీద తాళం తీసుకుని బీరువాలో నగ నట్రా సక్కబెట్టి రాజాలా అక్కడ నుండి సక్కంగా తరలి పోయాడు,ఈ ఘటన కొత్త పాలెం లొ మల్లవారి వీధి లొ సోమవారం చోటుచేసుకుంది,వివరాలోకి వెలితె నిత్యం రద్దీగా ఉండె కొత్త పాలెం ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న మల్లవారి వీధి లొ విజయ్ కుమార్ అనె ఓ స్కూటర్ మెకానిక్ తన కుటుంబం తొ నివసిస్తున్నాడు, అయితే ఎప్పటిలాగే ఆయన భార్య మధ్యాహ్నం పదకొండు గంటలకు ఇంటికి తాళం వేసుకుని ఆ తాళం ఇంటి ద్వారబంధం గడపపై పెట్టి ప్రధాన రహదారి లొ గల తన భర్త షాపు దగ్గరికి వెళ్ళి తిరిగి వచ్చి చూడగా ఇంటి తాళం తీసి దర్జాగా బీరువా తాళం తీసి బీరువాలో గల ముప్పై వేల రూపాయల నగదు, ముప్పావు తులం బంగారం నగలు తీసుకుపోయాడని విజయ్ కుమార్



ఆవేదన తొ తెలిపారు,పైసా పైసా కూడబెట్టిన డబ్బు ఉన్న కొద్దిపాటి బంగారం తస్కరించారని కన్నీటి పర్యంతమయ్యారు,ప్రతీ రోజు గడప పై తాళం పెట్టి బయటకు వెళ్లడం కనిపెట్టి మరీ ఈ పనిచేసారని, పోలీసులు ఈ వీధి లొ ఉన్న ప్రతీ ఒక్కరినీ విచారిస్తె దొంగదొరికె అవకాశం ఉంటుందని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు బాధితుల పిర్యాదు మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు,అయితే కొత్తపాలెంలొ రాను రాను దొంగతనాలు, అల్లర్లు, ఎక్కువ అవుతున్నాయని,నిన్న మధ్యాహ్నం మద్యం మత్తులొ ఇద్దరు యువకులు కొత్తపాలెం పోలిపల్లమ్మ గుడి వద్ద ఓ కొబ్బరి బొండాలు అమ్ముకునె వ్యక్తి పై తిరగబడి బొండాలను ఉచితంగా ఇవ్వాలంటూ నానా యాగీ చేసారు, జంక్షన్ లొ గల టిఫిన్ సెంటర్ల వద్ద ఇలాంటి గొడవలు నిత్యకృత్యం గా మారాయి,పోలీసులకు పిర్యాదు చేయగా రెండు రోజుల పాటు విచారణ జరిపి మమ అనిపిస్తున్నారు తప్ప పలితం ఉండటంలేదు,కొత్త పాలెం రోడ్లు మీద తిరగాలంటేనె బయపడుతున్నారు,ఇకనైనా పోలీసులు ఈ ప్రాంతంపై నిఘా పెట్టి ఇటువంటి దురాగతాలు ఆపె విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# తిరుమల శ్రీవారి సేవలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కుటుంబం



కందుకూరు,
:కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని మంగళవారం ఉదయం దర్శించుకున్నారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు, సతీమణి సౌజన్య, కుమారులు అవినాష్, సందీప్ లు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలపై శ్రీనివాసుడి చల్లని చూపులు ఎల్లప్పుడూ ఉండాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు స్వామిని కోరుకున్నారు. అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత ప్రగతిని సాధించాలని ప్రార్థించారు.. వారి వెంట నెల్లూరు పార్లమెంటు టిడిపి ఉపాధ్యక్షులు మామిళ్ళపల్లి ఓంకార్ దంపతులు, టిడిపి నాయకులు అబ్బూరి చందు, అబ్బూరి వేణు తదితరులు ఉన్నారు.



# మోసపోయిన మహిళకు పోలీసులు సహాయం

అక్షర విజేత విశాఖ బ్యూరో:: ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేస్తున్న ఓ మహిళ ఎఆర్ కానిస్టేబుల్ నమ్మి సుమారు పదకొండు లక్షల రూపాయలు ఇచ్చి మోసపోయింది, విశాఖ పోలీస్ కమిషనర్ ను కలిసి ఈ విషయం చెప్పి సహాయాన్ని అర్ధించగా మహారాణి పెట సి.ఐ.ని కలవమని కమీషనర్ శంకబ్రత బాగ్చి చెప్పగా,వెంటనె మహారాణి పేట సిఐ దివాకర్ యాదవ్ సంబందిత ఎఆర్ కానిస్టేబుల్ ను పిలిపించి మొదట ఐదు రోజులలొ ఆరు లక్షలు,మరొ పదిహేను రోజులలొ ఐదు లక్షలు, మొత్తం పదకొండు లక్షలు బాదితురాలుకు ఇప్పించడంతొ బాధితురాలు కమీషనర్ శంకబ్రత బాగ్చి కు క్రృతజ్ఞతలు తెలుసుకుంటూ రావుఅనుకున్న డబ్బు రావటంతొ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## రైతులకు ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ

తాడేపల్లిగూడెం, (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: రాష్ట్రంలోని రైతులకు ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులకు అందజేస్తున్నారని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. నియోజవర్గం లోని పెంటపాడు మండలం రావిపాడు, మీనవలూరుల్లో ఏర్పాటు చేసిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం పాస్ పుస్తకాలపై జగన్ బొమ్మ వేసి పంపిణీ చేశారని తాతలనాటి ఆ స్త్రీలపై ముఖ్యమంత్రి జగన్ బొమ్మ వేయటం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు అని అన్నారు. తల్లిదండ్రుల నుంచి వచ్చిన వారసత్వ ఆస్తులను తనే ఇచ్చినట్టుగా తన బొమ్మ వేసుకోవడం ఉద్యోగం ఉందన్నారు. కూటమి ప్రభుత్వం పాస్ పుస్తకాలపై రాజముద్ర వేసి వారి ఆస్తి వారికి చెందేల చర్యలు తీసుకున్న మన్నారు. గత ప్రభుత్వం ముసుగులో రాష్ట్రాన్ని లూటీ చేసిందని ఆయన ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల్లో కనీసం రహదారులు కూడా వేయలేకపోయారని ఆయన ఎద్దేవా చేశారు. ప్రధాన రహదారి నుంచి వచ్చే రహదారి పాడిపోయిందని దానిని ఆరు నెలల్లో నిర్మిస్తానని ఆయన హామీ ఇచ్చారు. తాడేపల్లిగూ డెం రావడానికి ప్రధాన రహదారులు లేవని వాటిని పూర్తి చేస్తామన్నారు. నియోజవర్గానికి రహదారి నిమిత్తం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 25 కోట్లు ఇచ్చినట్లు ఆయన చెప్పారు. ఆయనకు మనం ఎంతగానో రుణపడి ఉండాలన్నారు. అనంతరం మీనవూరులో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో మండల ఎంపీపీ కట్టు బోయిన వెంకటలక్ష్మ, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు పుల్లాబాబి, పాలూరి వెంకటేశ్వరరావు, తాడేపల్లిగూడెం మండల జనసేన పార్టీ అధ్యక్షుడు అడపా ప్రసాద్, కట్టు బోయిన కృష్ణ ప్రసాద్, బోరాడ శ్రీను, గుండమ్మగారి సురేష్ గ్రామ సర్పంచులు, సొసైటీ చైర్మన్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు



# బలమైన రాజకీయ శక్తిగా 'జనసేన '

**ప్రజాపక్షమే పరమావధి**

జనసేన కేవలం అధికార పక్షంగానే కాకుండా, ప్రజలకు – ప్రభుత్వానికి మధ్య ఒక వారధిలా పనిచేస్తోంది. పవన్ కళ్యాణ్ అనుసరిస్తున్న 'సమతుల్య రాజకీయ విధానం' వల్ల అటు అభివృద్ధి, ఇటు సంక్షమం రెండూ సమాంతరంగా సాగుతున్నాయి. ఆర్భాటాలకు పోకుండా, ఆచరణాత్మక పరిష్కారాలకే మొగ్గు చూపడం ఆయన శైలిగా మారింది.

**యువత మరియు మహిళల్లో చెరగని ముద్ర**

రాష్ట్రవ్యాప్తంగా యువత జనసేనను తమ భవిష్యత్తుకు భరోసాగా భావిస్తున్నారు. పవన్ కళ్యాణ్ మాటల్లోని నిజాయితీ, చేతల్లోని స్పష్టత మహిళా ఓటర్లలో కూడా పెద్ద ఎత్తున మార్పు తెచ్చింది. సామాజిక న్యాయం కేవలం నినాదంగా కాకుండా, పార్టీ పదవుల్లోనూ, ప్రభుత్వ నిర్ణయాల్లోనూ కనిపిస్తుండటం జనసేన బలపడటానికి ప్రధాన కారణమైంది.బలమైన ప్రత్యామ్నాయం నుంచి.. తిరుగులేని శక్తి వైపు ఒకప్పుడు జనసేన గెలుస్తుందా? అన్న సందేహాల నుంచి.. నేడు జనసేన లేని ఏపీ రాజకీయం ఊహించలేము అనే స్థాయికి పార్టీ చేరుకుంది. పవన్ కళ్యాణ్ మార్క్ పాలనపై పెరుగుతున్న ఈ ప్రజా విశ్వాసం, రాబోయే రోజుల్లో జనసేనను రాష్ట్రంలో ఒక తిరుగులేని రాజకీయ శక్తిగా నిలబెట్టబోతోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు

# పాడేరు మెడికల్ కాలేజీలో సందడే సందడి.

**- ప్రిన్సిపాల్ డాక్టర్ హేమలతాదేవి ఆధ్వర్యంలో ఘనంగా వార్షికోత్సవ కార్యక్రమాలు ప్రారంభం.**







పాడేరు జనవరి 5 : ఈ నెల 9 న మెడికల్ కాలేజీ మెదటి వార్షికోత్సవం సందర్భంగా సోమవారం ప్రిన్సిపాల్ డాక్టర్ డి.హేమలతాదేవి ఆధ్వర్యంలో ఘనంగా వార్షికోత్సవ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.అరోహన్ పేరిట వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ హేమలతాదేవి క్రీడా జ్యోతి వెలిగించి, క్రీడా పోటీలను ప్రారంభించారు.ఉదయం నుంచి విద్యార్థులు ఆటపాటలతో, క్రీడా పోటీలతో సందడి చేశారు.ఈ నెల 9 వరకు క్రీడా పోటీలను నిర్వహించి అదే రోజు వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.ప్రిన్సిపాల్ డి.హేమలతాదేవి అంకితభావం తో మొదటి సంవత్సరం మెడికల్ కాలేజీలో విద్యాభ్యాసం విజయవంతంగా జరిగిందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.హేమాలతాదేవితో పాటూ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పాపారత్నం, డాక్టర్ లక్ష్మ కుమారి, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నర్సింగరావు, ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరు పట్టణంలోని వీవర్స్ కాలనీ మైదానంలో శ్రీ నీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా నిర్వహించిన ఒంగోలు ఎద్దుల బలప్రదర్శన పోటీల్లో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి





అక్షర విజేత ఎమ్మిగనూరు:
రాష్ట్ర స్థాయిలో ప్రసిద్ధిగాంచిన ఒంగోలు ఎద్దులు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఉత్తమ జాతి ఎద్దులు ఈ బలప్రదర్శనలో పాల్గొనడం విశేషం.ఈ కార్యక్రమం రైతులకు ఎంతో ఉత్సాహాన్ని, ఆనందాన్ని కలిగించేదిగా ఉండగా, పెద్ద సంఖ్యలో రైతులు, పశుపోషకులు ఆసక్తిగా వీక్షంచారు. ఒంగోలు ఎద్దుల ప్రాముఖ్యతను, వ్యవసాయానికి వాటి పాత్రను గుర్తు చేస్తూ ఈ బలప్రదర్శన రైతు సంస్కృతిని ప్రతిబింబించింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు దేశానికి వెన్నెముకలని, వారి సంక్షమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తూ రైతుల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తోందని తెలిపారు. రైతులకు అండగా ప్రభుత్వం ఎల్లప్పుడూ నిలుస్తుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షలు భాస్కర్ల చంద్రశేఖర్ గారు, రైతులు, పశుపోషకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వవైద్యంపై అసత్య ప్రచారం తగదు

## ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

తాడేపల్లిగూడెం, (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:
ప్రభుత్వ వైద్య, ఆరోగ్య వ్యవస్థపై వైసిపి అసత్య ప్రచారం చేయటం తగదని శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు.జగన్ ప్రభుత్వ అసమర్థత వల్ల గాడి తప్పిన వైద్య రంగాన్ని కూటమి ప్రభుత్వం సరిచేసి ప్రజలకు పూర్తి స్థాయి వైద్య సేవలు అందించే విధంగా అభివృద్ధి చేసిందన్నారు.వివిధ అనారోగ్యాలతో ఇబ్బంది పడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఐదు కోట్ల రూపాయల పైనే సహాయం అందించామ న్నారు. అంబులెన్సులపై దుష్ప్రచారం చేయడం దారుణమన్నారు. అంబులెన్స్ లు పూర్తిస్థాయిలో నిర్వహిస్తున్నామని జిపిఎస్ ద్వారా పర్యవేక్షణ జరుగుతుందని ఎలాంటి ఇబ్బంది లేకుండా వైద్య సేవలు అందుతున్నాయని అన్నారు. అంబులెన్స్ చార్జీలను కూడా ప్రభుత్వం నిర్ణయించి అమలు చేస్తుందన్నారు. ఎలాంటి దోపిడీ జరగకుండా తగిన చర్యలు చేపట్టామన్నారు. ప్రజారోగ్యం విషయంలో పూర్తి చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో తుప్పు పట్టిన అంబులెన్స్ వ్యాన్ లను ఫోటోలు తీసి, అవి ఇప్పుడు ఉన్నట్టుగా సొంత మీడియాలో ప్రభుత్వం పై విష ప్రచారం చేయటం ప్రజలు గమనించాలని అన్నారు. వైసిపి హయాంలో ప్రజారోగ్యం పేరు చెప్పి దోపిడీ చేశారని విమర్శించారు. పిపిపి విధానం అనేది వాజ్ పేయి ప్రధానమంత్రిగా ఉన్న సమయంలోనే ప్రవేశపెట్టారని, జాతీయ రహదారులు నిర్మించారని గుర్తు చేశారు. ప్రభుత్వం వద్ద అవసరమైన నిధులు లేనప్పుడు పిపిపి విధానం ద్వారా అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎలా నిర్మించినా వైద్య కళాశాలలు ప్రభుత్వ అధీనంలోనే ఉంటాయని తెలిపారు.దాని మీద కూడా విష ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేసి రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా చేసి అభివృద్ధికి ఆటంకం కలిగించడమే వైసిపి దురుద్దేశమని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సహకారంతో తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో భారీ ఎత్తున రోడ్లు అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. గతంలో ఉపముఖ్యమంత్రిగా ఉండి రోడ్లు గుంతలు కూడా పుడ్చలేని అసమర్థుడు మేము అభివృద్ధి చేస్తుంటే తప్పుడు విమర్శలు చేస్తున్నారని ఎమ్మెల్యే విమర్శించారు. ఇలాంటి తప్పుడు ప్రచారం మాని సద్విమర్శలు చేయాలని కోరారు. అనంతరం



ఆసుపత్రుల్లోని అత్యవసర విభాగం తదితర విభాగాలను, అంబులెన్సు లను ఎమ్మెల్యే పరిశీలించారు. ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతున్న రోగులను సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు .ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ పాల్, తాడేపల్లిగూడెం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ ఈటకోట తాతాజీ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బడుగు వెంకటేశ్వరరావు, వర్తనపల్లి కాశి, పుల్ల బాబి,పాలూరి వెంకటేశ్వరరావు, మద్దాల మణికుమార్, రామ్ లక్ష్మణ్, పేతిన గిరి, వాడపల్లి వాడపల్లి సుబ్బరాజు,కూటమి నాయకులు, ప్రభుత్వాసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బుజ్జిగి నాగమ్మ మరణం దళిత జాతికి తీరని లోటు

**నివాళులు అర్పించిన బిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రామతీర్థం అమ్రేష్. దేవపుత్ర**

అక్షర విజేత మంత్రాలయం:
బూదూరు గ్రామానికి చెందిన బుజ్జిగి నాగమ్మ చిన్న వయసులోనే అనారోగ్య కారణాలు తో మరణించడం దళిత జాతికి తీరని లోటని బి యస్ యస్ నాయకులు రామతీర్థం అమరేష్. నందవరం నరసప్ప, మాల ఉసేని, దేవపుత్ర, సుగుర్ రాజేష్, బాలస్వామి, చిన్న బాలస్వామి, బోయ



విజయుడు,రోగన్న, ఈరన్న తదితరులు ఆమె భౌతిక కాయానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బుజ్జిగి నాగమ్మ బుదూర్ గ్రామంలో ఆశ వర్కర్ గా విధులు నిర్వహిస్తూ దళిత ఉద్యమంలో చురుకుగా పాల్గొనేదని ఆమె మరణం జాతికి తీరని లోటని నాయకులు తెలిపారు, నాగమ్మ ఆశయ సాధనలు ముందుకు కొనసాగిస్తామని అన్నారు . ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల బిఎస్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

విజేత
బుధవారం 07 జనవరి 2026

# విదేశీ పర్యాటన ముగించుకొని స్వదేశానికి విచ్చేసిన సీఎం చంద్రబాబును కలిసి శుభాకాంక్షలు తెలిపిన పట్లోళ్ల మహిపాల్ రెడ్డి

రాయికోడ్ 05 జనవరి)
విదేశీ పర్యాటన ముగించుకొని స్వదేశానికి తిరిగి విచ్చేసిన ముఖ్యమంత్రి వర్యులు. నారా చంద్రబాబు నాయుడు హైద్రాబాద్ రాజీవ్ గాంధీ ఇంటర్ నేషనల్ విమానాశ్రయంలో, ఆదివారం నాడు రాత్రి 8:00 గంటలకు టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జహీరాబాద్ పార్లమెంట్ కోశాధికారి,కర్చల్ గ్రామ మొదటి వార్డు మెంబెర్ పట్లోళ్ల మహిపాల్ రెడ్డి కలిసి పుష్పగుచ్చం అందించి నూతన శుభాకాంక్షలు తెలిపారు. మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ పరంగా ఎన్ని నామినేటెడ్ పదవులు ఇచ్చినా, కర్చల్ గ్రామంలో గత 30 సంవత్సరాల క్రితం ఐదు పర్యాయాలుగా పెద్దలు టీడీపీ సర్పంచ్ గా పనిచేసిన గాని, తెలంగాణ రాష్ట్రం వేరుకవడంతో, కొంత దూరం ఉండడం వల్ల నేను టీడీపీ పార్టీని ఎన్నడు విడలేదు. కర్చల్ గ్రామంలో, టీడీపీ పార్టీ నుండి మళ్ళీ మొదటి వార్డు మెంబెర్ గా పోటీ చేసి గెలవడం జరిగింది.కర్చల్ గ్రామ ప్రజల ఆశీస్సులతో, నా మొదటి వార్డు మెంబెర్ గా 13 ఓట్ల మెజార్టీతో విజయం సాధించడంతో,నేను మొదటి వార్డు మెంబెర్ గా గెలిచినా సందర్భంగా ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారికి బహుమతిగా ఇవ్వడం జరిగింది. ఇక ముందు తెలంగాణ టీడీపీ పార్టీ ఆదేశాలతో, ఎంపీటీసీ మరియు జడ్పీటీసీ స్థానాలకు టీడీపీ పార్టీ నుండి నిలబడడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.



# చేర్యాల మున్సిపల్ కమిషనర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి

## -సిపిఎం చేర్యాల టౌన్ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు

చేర్యాల,జనవరి06(
సిద్దిపేట జిల్లా చేర్యాల మున్సిపాలిటీ పరిధిలో సోమవారం ఉదయం11 గంటలకు సమావేశం ఉందని చెప్పి అన్ని రాజకీయ పార్టీలకు సర్కులర్ పంపినటువంటి మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది,సమావేశం సమయం మధ్యాహ్నానికి పొడిగించారు.ఆ విషయాన్ని అన్ని పార్టీ నాయకులకు పొడిగించినట్టు మున్సిపల్ కమిషనర్ అందించకపోవడం అనేక అనుమానాలకు తావిస్తుందని,మున్సిపల్ కమిషనర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు అన్నారు.కేవలం అధికార అలాగే ప్రతిపక్ష పార్టీలకు చెప్పడం,వారితో సమావేశం నిర్వహించడం కరెక్ట్ కాదని,ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ అన్ని రాజకీయ పార్టీల నాయకులకు సమాచారం అందించి సమావేశం నిర్వహించాలని సిపిఎం డిమాండ్ చేసింది.ఈ సమావేశంలో పార్టీ నాయకులు ముస్త్యాల ప్రభాకర్,ఎర్ర బోస్ అశోకు,పోలోజు శ్రీహరి,ఇప్పకాయల శోభ,రాళ్ల బండి భాస్కర్,ఆముదాల నర్సిరెడ్డి,బొంగుని భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.




# వి ఆర్ కె పురం లో వాటర్ ట్యాంక్ మరమ్మతులు చేపిస్తున్న సర్పంచ్ డి రమ్య

(వాజేడు మండలం స్ )ములుగు జిల్లా వెంకటాపురం మండలం వి ఆర్ కె పురం గ్రామంలో గత కొన్ని రోజులుగా ఎస్సీ కాలనీలో వాటర్ ట్యాంక్ కి కింది భాగంలో పైప్ లైన్ పగిలిపోవడంతో వాటర్ ట్యాంక్ పైకి నీళ్లు ఎక్కించకపోవడంతో ఆ ప్రాంతంలో మంచినీటి సమస్య ఏర్పడింది.అక్కడ ప్రజలు సర్పంచ్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన సర్పంచ్ సంబంధిత మిషన్ భగీరథ జైఈ శ్రీనివాస్ తో మాట్లాడి ఎస్సీ కాలనీలోని వాటర్ ట్యాంక్ దగ్గర ప్రధాన ప్రాబ్లం ఏంటి అనేది తెలుసుకుని అక్కడున్నటువంటి స్థానికుల సమాచారం మేరకు వాటర్ ట్యాంక్ కింద భాగంలో ఏదైతే పైప్లైన్ పగిలిపోయిందో దానిని మరమ్మతులు చూపించడాం జరిగినది.ఈ కార్యక్రమంలో వి ఆర్ కె పురం సర్పంచ్ డి రమ్య గ్రామపంచాయతీ సెక్రటరీ రాజేందర్ పంచాయతీ సిబ్బంది బి సతీష్ ఎస్ వెంకటేష్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.



# తహసిల్దార్ సంగ్రామ్ రెడ్డిని శాలువాతో సన్మానం సర్పంచ్ మల్గే రాజు

## -మీ అక్షర ప్రేమ అభిమానాలు మా గ్రామం పై ఉండాలన్న ఉప సర్పంచ్ శేరికర్ పండరి నాథ్




నాగల్ గిద్ద)
నాగల్ గిద్ద మండల పరిధిలోని శేరి దామర్ గిద్ద గ్రామ సర్పంచ్ మల్గే రాజు, మాజీ ఎంపీటీసీ తాజా ఉప సర్పంచ్ శేరికర్ పండరి నాథ్ నాగల్ గిద్ద రెవిన్యూ మండల ఎంఆర్ఓ.సంగ్రామ్ రెడ్డి ని, డిప్యూటీ తహసిల్దార్ శివకృష్ణ ను, ఎం ఇ ఓ.మన్మధ కిషోర్,ఏఈ హనుమంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.
ఈ సన్మాన కార్యక్రమంలో గణపతి రావు పటేల్ పాల్గొన్నారు.



# విద్యార్థులతో కలిసి భోజనం చేసిన సర్పంచ్

ప్రతినిధి
నాగల్ గిద్ద మండల పరిధిలోని గూడూరు గ్రామ సర్పంచ్ జగన్నాథ్ మైత్రీ ప్రాథమిక పాఠశాల యందు విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం మధ్యాహ్న భోజనం చేసినారు
విద్యార్థులతో కలిసి భోజనం చేసిన గూడూరు గ్రామ ప్రథమ పౌరుడు
విద్యార్థుల పట్ల అనురాగం, సామాజిక బాధ్యతాభావాన్ని చాటుతూ గూడూరు గ్రామ ప్రథమ పౌరుడు, సర్పంచ్ శ్రీ జగన్నాథ్ మైత్రి గారు విద్యార్థులతో కలిసి భోజనం చేసి, పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీ గోపాల్ గారు, ఉపాధ్యాయురాలు శ్రీమతి సంగీత గారు, అలాగే గ్రామ పెద్దలు సంగారెడ్డి గారు, మారుతి గారు, రవి గారు, దత్తు గారు, శంకర్ గారు, స్వామి గారు, శిరోమణి గారు తదితరులు పాల్గొని కార్యక్రమానికి మరింత శోభను చేకూర్చారు.

# నామకరణ మహోత్సవంలో పాల్గొన్న వై.పండరి



నాగల్ గిద్ద
మండల కేంద్రంలో విపియస్ గణపతి సోదరుడు శంకర్ కుమార్తె నామకరణ మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది..ఈ నామకరణ మహోత్సవంలో బహుజన సిద్ధాంత కర్త వై.పండరి పాల్గొని చిన్ని కూతుర్ని ఆశీర్వదించి శుభాకాంక్షలు చెప్పినారుతొట్టెల కార్యక్రమంలో బహుజన సిద్ధాంత కర్త వై. పండరి ని శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.

# నాగల్ గిద్ద ఎస్ఐకి కలసిన నావి సైనికుడు

నాగల్ గిద్ద)
నాగల్ గిద్ద మండలంలోని మోర్గి కూడాలి వాద్ద ఉన్న పోలీస్ స్టేషనకు నావి లో ఉద్యోగం సాధించి సోమవారం నాడు నాగల్ గిద్ద ఎస్సై కాశీపురం రామకృష్ణకు కృతజ్ఞత తెలపడం కోసం రావడం జ రిగింది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము శ్రీకాకుళం జిల్లాకు చెందిన దిలీప్ సోషల్ మీడియాలో(ఇంస్టాగ్రామ్) కాశిపురం రామకృష్ణతొ పరిచయం ఏర్పడింది. పేద కుటుంబానికి చెందిన నాకు అన్నయ్య పరిచయమైన అయినా తర్వాత నన్ను సొంత తమ్ముడిలా భావించి ఆర్థికంగా, మానసికంగా చాలా సపోర్ట్ చేసాడని దిలీప్ తెలిపాడు.జాబ్ వచ్చాక ట్రైనింగ్ కి సమయం తక్కువ ఉండటం తొ కలవలేక పోయానని ఒడిశా, ముంబైలలో ట్రైనింగ్ పూర్తిచేసుకొని ఆదివారం రోజు నాగల్గిద్దా పోలీస్ స్టేషన్ కి వచ్చి కలిశానన్నారు అందుకు పోలీసులు, మండల యువకులు నావి సైనికుడు దిలీప్ కు అభినందనలు తెలిపారు



# కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రుని ఆకస్మికంగా తనిఖీ చేసిన - ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి టౌన్,
కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం శాసనసభ్యులు, మరియు ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగినది. తదుపరి ఆయన అక్కడ అందుతున్న వైద్యసేవలగురించి , రోగులకు అందుతున్న వైద్యం, సదుపాయాల గురించి స్వయంగా రోగులను అడిగి తెలుసుకున్నా రు.
పేషెంట్ల పట్ల నిర్లక్ష్యం వహించద్దు అని హాస్పిటల్ సిబ్బందికి తగు సూచనలు చేశారు.



# రాష్ట్ర ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సంఘం జాయింట్ సెక్రెటరీగా చక్కా కేశవ

కందుకూరు, రాష్ట్ర ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సంఘం జాయింట్ సెక్రెటరీగా డా"చక్కా వెంకట కేశవరావు రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ గా నియమితులయ్యారు. విజయవాడ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ భవనము నందు మంగళవారం వాసవి పెనుగొండ క్షేత్ర పీఠాధిపతి పరమ పూజ్య శ్రీశ్రీశ్రీ బాల స్వామీజీ ఆశీస్సులతో వారి సమక్షంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్న సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ రవికుమార్ చక్కా కేశవరావును జాయింట్ సెక్రెటరీగా నియమించారు. బాల స్వామీజీ కేశవరావుకు ఆశీస్సులు అందజేశారు.ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ తన మీద నమ్మకంతో రాష్ట్ర ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సంఘం జాయింట్ సెక్రెటరీగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్ కి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సంఘం అభివృద్ధికి తన వంతు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని కేశవరావు తెలిపారు. రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా నియమితులైన కేశవరావుకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. తనకి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కేశవరావు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



# మాజీ సీఎం వైయస్ జగన్ ని మర్యాద పూర్వకంగా కలిసిన దద్దాల..

కనిగిరి టౌన్, :
తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో గౌరవ పార్టీ అధ్యక్షులు,మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డిని కనిగిరి నియోజకవర్గం వైయస్ఆర్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. నియోజకవర్గానికి సంబందించిన పలు కీలక విషయాలుపట్ల జగన్ కు వివరించారు.ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి చేపడుతున్న కార్యక్రమాలు గురించి ఇరువురితో చర్చించారు.కనిగిరి నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించడం పట్ల మరియు కష్ట కాలంలో పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అండగా నిలబడుతున్న తీరుకు గాను ఇంచార్జి దద్దాల నారాయణ ను జగన్ అభినందిస్తూ ఇదే ఉత్సాహంతో ముందుకు పోవాలని సూచించి, అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించినట్లు ఆయన తెలిపారు.

తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మంగళవారం మాజీ సీఎం, గౌరవ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ని వెలిగండ్ల మండలం పార్టీ నాయకులతో కలిసి కనిగిరి నియోజకవర్గం వైయస్ఆర్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలానికి సంబందించిన పలు కీలక విషయాలు జగన్ దృష్టికి ఆయన తీసుకొని వెళ్లారు.ఈ సందర్భంగా మీ అందరికీ పార్టీ మరియు ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ అండగా ఉంటారని భరోసానిచ్చి, అందరూ మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ అధ్యక్షులు జగన్ సూచించారు.
ఈ కార్యక్రమం లో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు,వెలిగండ్ల మండలం జడ్పీటీసీ గుంటక తిరుపతి రెడ్డి,ఎంపీటీసీలు పాపబత్తిన నాగేశ్వరావు,గిద్ద తిరుపతమ్మ, నాగం వెంకట గురవయ్య, రొండా తిరుపతిరెడ్డి, పూలూరి స్వప్న,తాతపూడి మేరీపుష్ప,కో-ఆప్షన్ షేక్ హమీద్, మాజీ-ూవీజ డైరెక్టర్ బొబ్బా వెంకటరెడ్డి, పార్టీ నాయకులు ఎరువ సాయి, భూమిరెడ్డి నారాయణ రెడ్డి, గంజి విష్ణువర్ధన్ రెడ్డి,ముక్కు శ్రీనివాసుల రెడ్డి, సైకం ఏడుకొండలు రెడ్డి, బోడే కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు..



# వైభవంగా మృత్యుంజయ యజ్ఞం

ఝరాసంగం )
ఝరాసంగం మండలం బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో సోమవారం విశ్వశాంతి, ధర్మ పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న మృత్యుంజయ లక్ష జతయజ్ఞం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండలం తో పాటు కర్ణాటక ఇతర ప్రాంతాలలో ని ప్రజలు ఆలయంలో నిర్వహించిన మహా మృత్యుంజయ లక్ష జప యజ్ఞానికి హాజరయ్యారు. జ్యోతిర్లింగాలకు అభిషేకం, శ్రీ దత్తాత్రేయ స్వామివారి దర్శించుకుని మంగళ హారతి నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. వారికి ఆశ్రమ పీఠాధిపతులు అవధూత గిరి మహారాజ్, సిద్దేశ్వరానందగిరి మహారాజ్ తీర్థ ప్రసాదాలు అందజేశారు. 11:30 నిమిషాలకు ప్రారంభమైన మృత్యుంజయ మహా యజ్ఞం 2:29 నిమిషాలకు పూర్ణాహుతితో ముగిసింది. చెల్మెడ గ్రామ నూతన సర్పంచ్ మరియు కాంట్రాక్టర్ రాజు పాటిల్ పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు.

# ప్రకాశం జిల్లాలో పోలీస్ స్టేషన్‌ల విలీనం నేపథ్యంలో ఉలవపాడు స్టేషన్‌ను పరిశీలించిన ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్

**-రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి**

**-నేర నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడికి గట్టి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ**

**-తరుచు విజిబుల్ పోలీసింగ్ చేపడుతూ నేరాలను కట్టడి చెయ్యాలి**

**-పోలీస్ సిబ్బంది క్రమశిక్షణ, వృత్తిపట్ల నిబద్ధత,అంకిత భావంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి:జిల్లా ఎస్పీ**









కందుకూరు,
ప్రకాశం జిల్లాలో కందుకూరు సబ్ డివిజన్ ను కలపటం (విలీనం) ప్రక్రియలో భాగంగా ఉలవపాడు పోలీస్ స్టేషన్ స్థితిగతులు, సిబ్బంది పని తీరును, కేసుల నమోదు, ప్రజలకు అందుతున్న సేవలు, శాంతి భద్రతలను క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి ఉలవపాడు పోలీస్ స్టేషన్ మంగళవారం జిల్లా ఎస్పీ సందర్శించి పోలీస్ స్టేషన్ ఆవరణాన్ని,గదులను, రిసెప్షన్ కౌంటర్, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పట్టుబడిన వాహనాలు మరియు తదితర రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్, నేర నివారణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై అధికారులను ఆరా తీసి పలు సూచనలు చేసారు. పోలీస్ స్టేషన్ లో పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకొని వాటిని త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి తక్షణమే పిర్యదుదారులకు పరిష్కారం అందించాలని, మహిళల భద్రత విషయంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, మహిళలు/చిన్నారులపై జరిగే అకృత్యాలకు సంబంధించి వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. చెడు నడతకలిగిన వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ప్రతి వాహనదారుడు హెల్మెట్ వాడాలని, రోడ్డు భద్రత నియమాలు పాటించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పండుగలు, ఉత్సవాల సమయంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. స్టేషన్ విలీనంతో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, పోలీస్ సేవలు మరింత వేగవంతంగా, సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా ఫిర్యాదులపై సత్వర స్పందన, కేసుల దర్యాప్తులో నాణ్యత, రికార్డుల నిర్వహణలో స్పష్టత ఉండాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

**గుడ్లూరు పోలీస్ పరిధిలో ఉన్న ఇండోసోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను మరియు రామాయపట్నం పోర్ట్ ప్రాంతాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ**





ఈ సందర్భంగా ఇండోసోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్‌లో కొనసాగుతున్న నిర్మాణ పనులు, కార్మికుల భద్రత, పారిశ్రామిక కార్యకలాపాలు మరియు భవిష్యత్ ప్రణాళికలపై జిల్లా ఎస్పీకి వివరించారు. నిర్మాణ ప్రాంతాల్లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు.అనంతరం రామాయపట్నం పోర్ట్ నిర్మాణ ప్రాంతాన్ని జిల్లా ఎస్పీ పరిశీలించారు. పోర్ట్ అధికారులు అక్కడ జరుగుతున్న పనులు, స్థితిగతులను జిల్లా ఎస్పీకి వివరించారు. పోర్ట్ పరిధిలో భద్రతా ఏర్పాట్లు, పోర్ట్ అభివృద్ధి నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోనే పోర్టు ఒక ముఖ్యమైన ప్రాంతమని, పోర్టు యాజమాన్యం సమన్వయముతో భద్రతను పటిష్టంగా ఉంచాలన్నారు.జిల్లా ఎస్పీ వెంట ఎస్బి డిఎస్పీ చిరంజీవి, కందుకూరు డిఎస్పీ సిహెచ్. వి. బాలసుబ్రమణ్యం, కందుకూరు సిఐ షైక్ అన్వర్ బాషా, గుడ్లూరు సీఐ జి.మంగారావు, ఉలవపాడు ఎస్సై వెంకటరావు, గుడ్లూరు ఎస్సై వెంకటరావు మరియు సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా దద్దాల తనయుడు జ్ఞాన్ క్రిత్విక్ యాదవ్ జన్మదిన వేడుకలు..

**పార్టీ శ్రేణుల మధ్య -కనిగిరి పార్టీ కార్యాలయం లో కేక్ కటింగ్-20 మంది చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు పంపిణీ**

**-జ్ఞాన్ క్రిత్విక్ ను ఆశీర్వదించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు**

కనిగిరి టౌన్, :
కనిగిరి నియోజకవర్గం వైయస్ఆర్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ తనయుడు దద్దాల జ్ఞాన్ క్రిత్విక్ యాదవ్ మూడవ జన్మదిన వేడుకలను స్థానిక పార్టీ ఆఫీస్ లో నియోజకవర్గం వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు మధ్య ఘనంగా నిర్వహించారు.కేక్ కటింగ్ చేసి జ్ఞాన్ క్రిత్విక్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు.ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని,ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో నిండునూరేళ్లు జీవించాలని ఆశీర్వదించారు. తన కుమారుడు దద్దాల జ్ఞాన్ క్రిత్విక్ యాదవ్ పుట్టినరోజు పురస్కరించుకొని నియోజకవర్గంలోని 20 మంది పేద చిరువ్యాపారులకు ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో తోపుడు బండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిరు వ్యాపారాలు చిరంజీవి జ్ఞాన్ క్రిత్విక్ ను ఆశీర్వదించి, దద్దాల నారాయణ యాదవ్ కి కృతజ్ఞతలు తెలిపి ఆనందం వ్యక్తం చేశారు.
ఈ వేడుకలో షేక్ అబ్దుల్ గఫార్,మడతల కస్తూరి రెడ్డి, కల్లూరి రామిరెడ్డి,గోపవరపు బొర్రారెడ్డి,గజ్జల వెంకటరెడ్డి, యక్కంటి శ్రీనివాసుల రెడ్డి,చింతగుంట్ల సాల్మన్ రాజు, సూరసాని మోహన్ రెడ్డి,గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, పులి శాంతి,తమ్మనేని సుజాత, అయిమల్ల నాగమణి, వాకమల్ల రాజశేఖర్ రెడ్డి,డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, డాక్టర్ షేక్ నాయబ్ రసూల్,ముల్లంగి శ్రీహరి రెడ్డి,పోలక సిద్ధారెడ్డి,రాచపూడి మాణిక్యరావు,గూడూరి అబ్రహం లింకన్,మూలే గోపాల్ రెడ్డి,షేక్ ఖాజామహిద్దీన్,షేక్ చాంద్ భాషా,షేక్ గయాజ్,పులి శ్రీనివాసుల రెడ్డి,చింతం శ్రీనివాసులు,సిరుప గోవర్ధన్






రెడ్డి,రామనబోయిన శ్రీనివాసులు,దాసరి మురళి,ఎలిక నారాయణ,కుప్పనబోయిన వెంకటరామయ్య, దాదిరెడ్డి మాలకొండ రెడ్డి,సిగ కృష్ణారావు,కాకర్ల వెంకటేశ్వర్లు, గూడూరి అనిల్ బాబు,మేకల మాల్యాద్రి,దద్దాల రాములు,అత్యాల ఇసాక్,ముద్దా బాబు,లోకిరెడ్డి అంకిరెడ్డి,కలికాయి నారాయణ,చింతగుంట్ల కిషోర్ బాబు, చిన్నయ్య,దేవర వెంకటేశ్వర్లు,దరిశి సుబ్రహ్మణ్యం,బచ్చు వెంగళరావు గుప్తా,పల్నాటి భాస్కర్ రెడ్డి,ఆవుల తిరుపతిరెడ్డి,తెల్లగడ్డ వెంకటరావు,దామిరెడ్డి నాగేందర్ రెడ్డి,మద్దిశెట్టి భారతి,షేక్ షకీల,వేముల రేష్మ,లక్ష్మ, అచ్చాల శ్రీనివాసుల రెడ్డి,కన్నెటి సుబ్బారెడ్డి,యాళ్ళ కృష్ణారెడ్డి,తమ్మనేని వెంకటరెడ్డి,షేక్ ఖాసిం వలీ,షేక్ నాగూర్ వలి,షేక్ కరీం భాష,బత్తుల మాలి, చిల్లా వెంకటసాయి,పలుకూరి భాస్కర్,షేక్ షరీఫ్,వంకదారి రాజా,రేగుల బాలయ్య చౌదరి,శీలం సుదర్శన్,గుంటగాని భాస్కరరావు,శ్యామల సాంబిరెడ్డి,సంగటి మహేందర్ రెడ్డి ,సాని కొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి,తాతపూడి నాని,గజ్జల నాగిరెడ్డి,షేక్ కాలేషా,నల్లగంగుల శ్రీను,కొండ్రు నరసింహ, పరిమి వెంకటరావు చౌదరి,మిట్ట రమేష్ రెడ్డి,చిలకల నారాయణరెడ్డి,రంగయ్య,డబ్బుకొట్టు రవికుమార్,నాలి వెంకటేశ్వర్లు,నాలి వెంకట రమణయ్య,పెరికల వెంకటేశ్వర్లు,గాలి నాగేశ్వరరావు,రాచర్ల నరేష్ ,పాపన బోయిన నాగరాజు,చీమలదిన్నె శివ,కేతినేని నరసింహ, జొన్నలగడ్డ ప్రహల్లాద,ఫౌండ్రి కొండారెడ్డి,ఏకుల వెంకటసుబ్బారెడ్డి,షేక్ నాగూర్ భాష, కాంచని లక్ష్మరెడ్డి, కాకర్ల మధు,మర్రి రాజు, రాచకొండ మహేంద్ర, మేకల వెంకటేశ్వర్ల తదితరులు పాల్గొన్నారు.





# కొత్త శివాలయం రోడ్డు నందు పోలీసుల కార్డినల్ సెర్చ్ కార్యక్రమం...

**కావలి:అ**
కావలి పట్టణంలోని కావలి రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న తుఫాన్ నగర్ మరియు కొత్త శివాలయం రోడ్డు నందు సోమవారం రాత్రి 8.30 గంటలకు కావలి డిఎస్పి శ్రీధర్ ఆధ్వర్యంలో కార్డినల్ సెర్చ్ కార్యక్రమంలో భాగంగా అనుమానితులైన వ్యక్తుల ఇళ్ల కి పోలీసులు వెళ్లి వివరాలు అడగడం జరిగింది.ఈ సెర్చ్ కార్యక్రమంలో 14 బైకులను రెండు ఆటో లను స్వాధీనం చేసుకున్నారు.పదిమంది అనుమానితులను విచారించారు. ఈ సందర్భంగా స్థానికంగా అక్కడున్న యువకులకు మహిళలకు నేరాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డిఎస్పి శ్రీధర్ మాట్లాడుతూ గంజాయి ఎవరైనా విక్రయిస్తున్న సరఫరా చేసిన ఎవరైనా అనుమానితులు కనిపిస్తే పోలీసులకు తెలపాలని అక్కడి వారికి తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీధర్ తో కలిసి ఒకటవ పట్టణ,రెండవ పట్టణ,రూరల్ సిఐలు,ఎస్ఐలు పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# అలేఖ్య.... ఆత్మగౌరవంలో రాజీ పడేది లేదని సత్తా చాటిన ఆర్యవైశ్య అతివ

కావలి,
ఆమె పేరు పోతుగంటి అలేఖ్య. నాలుగు దశాబ్దాల కాలం పాటు కావలి రాజకీయాలను తనదైన రీతిలో శాసించిన దివంగత గ్రంధి యానాదిశెట్టి ఏకైక రాజకీయ వారసురాలు.గత సార్వత్రిక ఎన్నికలకుముందు కావలిలో ఆర్యవైశ్యులంతా గంపగుత్తగా తెలుగుదేశంపార్టీకి ఓట్లు వేయడం అందరికీ తెలిసిందే. అందుకు ప్రతిఫలంగా ఆ సామాజిక వర్గానికి చెందిన యానాదిశెట్టి కుమార్తె అలేఖ్యకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటి నామినేటెడ్ హొదాను పార్టీ అధిష్టానం అప్పగించింది. అయితే ఆ హొదాలో ఉన్న ఆమెను మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇరుకున పెడుతుండతో ఆమె చాలా కరకుగానే రాజకీయంగా పావులు కదిపారు. తన ఆభిమాతాన్ని గౌరవించే పార్టీ పెద్దల దృష్టికి స్థానికంగా చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలపై ఏకరవు పెట్టారు. అలేఖ్య న్యాయమైన గోడు ఆలకించిన పార్టీ అగ్ర నాయకులు ఆమెకు భరోసాగా బాట వేశారు. సదరు మార్కెట్ కమిటీ కార్యదర్శిని సాగనంపారు. ఇప్పుడు అందరికీ అర్థమైంది.... ఆర్యవైశ్యులనుకుంటే చేయలేనిది అంటూ ఏమీ ఉండదు అని..ఆ దిశగా ఈ సామాజిక వర్గానికి చెందిన ఓ మహిళ చాటిచెప్పడం ఎంతైనా ప్రశంసనీయమే



# వ్యక్తి కనిపించడం లేదని కడియం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు.



కడియం
కడియం మండలం, వేమగిరి గ్రామానికి చెందిన కోలా రామకృష్ణ (63) అనే వ్యక్తి కనిపించడం లేదని తమ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయినట్లు కడియం సిఐ అల్లు వెంకటేశ్వరరావు తెలిపారు. జనవరి 4, 2026 తేదీన ఇంటి నుండి బయటకు వెళ్లారని, ఇప్పటివరకు తిరిగి రాలేదని రామకృష్ణ అల్లుడు అల్లంపల్లి సత్యనారాయణ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. రామకృష్ణ బయటకు వెళ్లేటప్పుడు నలుపు రంగు ప్యాంటు, లేత పసుపు రంగు షర్ట్ మరియు తలకు నల్లరంగు మంకీ క్యాప్ పెట్టుకుని ఉన్నారని, గత కొన్ని రోజులుగా గ్యాస్ట్రో హాస్పిటల్ నందు చికిత్స తీసుకుంటున్నారని, ఎవరికైనా సమాచారం తెలిస్తే తమ పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని కోరారు. దీనిపై కడియం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.